ప్రజాశక్తి

బుధవారం 28 డిసెంబరు 2022 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

ఆత్కూరు పిఎసిఎస్‌లో

రూ.2.65 కోట్లు గోల్‌మాల్

- కార్యదర్శి, క్యాషియర్లే నిందితులు
- కెడిసిసిబి ఛైర్మన్ తన్నీరు వెల్లడి



మాట్లాడుతున్న తన్నీరు నాగేశ్వరరావు, చిత్రంలో ఎమ్మెల్యే వంశీ మోహన్, సహకార శాఖ జిల్లా అధికారులు

ప్రజాశక్తి - గన్నవరం : ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి ఎస్.శంకరరావు, క్యాషియర్ కె.శివకుమారి రూ.2.65 కోట్ల మేర ఖాతాదారుల డిపాజిట్ నగదును గోల్‌మాల్ చేశారని కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు చెప్పారు. ఆత్కూరు సహకార సంఘంలో డిపాజిట్ సొమ్ము పోగొట్టుకున్న బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎంఎల్ఎ వంశీమోహన్ వినతిపత్రం ఇచ్చారు. దీంతో సిఎం పేషీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు కెడిసిసిబి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పలువురు అధికారులు మంగళవారం గన్నవరం ఎంఎల్ఎ వంశీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ సహకార సంఘంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయటానికి వచ్చిన ఖాతాదారులకు నకిలీ సర్టిఫికెట్లు, నకిలీ రసీదులు ఇచ్చి సుమారు రూ.1.36 కోట్ల నగదును సంఘం ఖాతాకు జమ చేయకుండా సొంతానికి వినియోగించుకున్నారని అధికారుల విచారణలో తేలినట్లు చెప్పారు. సంఘ పొదుపు ఖాతాల్లో నగదు జమ చేసుకొనేందుకు వచ్చిన ఖాతాదారుల వద్ద నగదు తీసుకుని వాటిని సంఘం ఖాతాలో జమచేయకుండా రూ.69 లక్షలు మేర సొంతానికి వినియోగించుకున్నారని గుర్తించినట్లు తెలిపారు. సంఘంలో ఉన్న వివిధ ఖాతాదారులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై రుణాలు పొందేందుకు చేసుకునే దరఖాస్తులను వారిద్దరూ నింపటం ద్వారా ఖాతాదారులకు తెలియకుండానే రూ.48 లక్షల మేర విత్ డ్రా చేసుకున్నారని వివరించారు. రైతులకు పంట రుణాలు మంజూరైనా సంబంధిత రైతులకు తెలియజేయకుండా ఆయా రుణ మొత్తాలను రూ.11 లక్షల మేర విత్ డ్రా చేసుకుని వినియోగించుకున్నారని తెలిపారు. ఆ ఇద్దరు ఉద్యోగులు చేసిన మోసం తెలిసిన అనంతరం బ్యాంక్ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారని, అసిస్టెంట్ రిజిస్ట్రార్, గుడివాడ సబ్ డివిజన్ వారు జరిపిన విచారణలో రూ.2.65 కోట్ల మేర మోసం జరిగిందని తేల్చారని వివరించారు. బాధితులకు న్యాయం

(మిగతా 6లో)

పింఛన్ల వడపోత

- లబ్ధిదారుల్లో గుబులు
- కృష్ణాజిల్లాలో 6,667 మందికి నోటీసులు
- 15 రోజుల్లో పరిష్కరించుకోకపోతే రద్దు చేస్తామని హెచ్చరిక



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

వృద్ధులు, వికలాంగులకు ఆసరాగా ఉంటున్న సామాజిక, ఆరోగ్య పింఛన్ల వడపోతకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. విభాగాలవారీ పింఛన్ లబ్ధిదారుల అర్హతలను మరోసారి పరిశీలిస్తోంది. నిబంధనలకు అనుగుణంగా లేవనే కారణాన్ని చూపుతూ సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు నోటీసులు జారీ చేయడంతో పలువురు లబ్ధిదారుల గుండెల్లో గుబులు రేగుతోంది. సామాజిక పింఛన్లకు ప్రభుత్వం ఆరు రకాల నిబంధనలు విధించింది. నెలకు 300 యూనిట్లకన్నా అదనంగా విద్యుత్ వినియోగిస్తున్న వారికి, నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండడం, ఆదాయపు పన్ను చెల్లింపు, 1000 చదరపు అడుగుల్లో ఇల్లు ఉండడం, నిర్దేశించిన విస్తీర్ణానికి మించి వ్యవసాయ భూమి కలిగి ఉండడం వంటి కారణాలను చూపుతూ కృష్ణాజిల్లా వ్యాప్తంగా పలువురు లబ్ధిదారులకు నోటీసులు అందించారు.

కృష్ణాజిల్లాలో 6,667 మందికి నోటీసులు

వైఎస్ఆర్ పింఛన్ కానుకగా కృష్ణాజిల్లాలోని 25 మండలాల్లో 2,25,712 మంది పింఛనుదారులకు ప్రతినెలా ప్రభుత్వం రూ.57.22 కోట్లు పంపిణీ చేస్తోంది. అయితే నిబంధనలకు అనుగుణంగా అర్హతలేదన్న కారణంతో జిల్లాలో మొత్తం 6,667 మందికి అధికారులు నోటీసులు పంపారు. నోటీసులు అందుకున్న వారిలో ఐదుగురు డప్పు కళాకారులు, 896 మంది వికలాంగులు, 154 మంది మత్స్యకార్మికులు, 93 మంది ఒంటరి మహిళలు, ఐదుగురు కల్లుగీత కార్మికులు, 176 మంది చేనేత కార్మికులు, 1132 మంది వితంతువులు, 4139 మంది వృద్ధులు ఉన్నారు.

రికార్డుల్లో లోపాలు...లబ్ధిదారులకు శాపాలు

ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామ సచివాలయంలో 409 మంది పింఛను లబ్ధిదారుల్లో 13 మందికి అధికారులు నోటీసులు జారీ చేశారు. 3 ఎకరాలకన్నా ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉన్నారనే కారణంతో ఎనిమిది మందికి, 300 యూనిట్లకుపైగా విద్యుత్ వినియోగించారనే కారణంతో ముగ్గురికి, కిరాయికి తిప్పుకునేందుకు కొనుగోలు చేసిన నాలుగు చక్రాల వాహనం ఉందని ఒకరికి, ఆదాయ పన్ను రిటన్స్ దాఖలు చేశారని ఒకరికి నోటీసులు ఇచ్చారు. రెవెన్యూ రికార్డుల్లో ఇతరుల భూములకు లబ్ధిదారులు లేదా వారి కుటుంబ సభ్యుల ఆధార్ అనుసంధానమైన కారణంగానే ఎక్కువ మందికి నోటీసులు అందినట్లు బాధితులు వాపోతున్నారు. నోటీసులకు సమాధానం ఇవ్వకపోతే తమకు ఆసరాగా ఉన్న పింఛన్ కోల్పోవాల్సి వస్తుందనే ఆందోళనతో బాధితులు ఉన్నారు. ఈ సమస్యలను పరిష్కరించు కునేందుకు సంబంధిత కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

అర్హులందరికీ పింఛన్ : డిఆర్‌డిఎ పీడీ పి ఎస్ఆర్ ప్రసాద్

పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల్లో అర్హులను ఎట్టి పరిస్థితుల్లో తొలగించే ప్రశ్న లేదు. నోటీసులు అందుకున్న వారి పింఛన్లు వెంటనే తొలగించరు. జనవరిలో కూడా వారికి పింఛన్లు పంపిణీ చేస్తాం. నోటీసులు అందుకున్న లబ్ధిదారులు తమకు పింఛన్ల పొందేందుకు అన్ని అర్హతలూ ఉంటే సంబంధిత ధ్రువపత్రాలను చూపి సమీప సచివాలయంలో వాటిని ఆన్‌లైన్లో అప్లోడ్ చేయించుకోవాలి. ఆ దరఖాస్తులను సంబంధిత ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారు.



క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి కొట్టు సత్యనారాయణ, ఇఓ భ్రమరాంబ తదితరులు

దుర్గగుడి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ మాస్టర్ ప్లానులో ప్రసాదాల పోటు, అన్నదాన భవనం, క్యూలైన్లు కాంప్లెక్స్, మల్టీ లెవల్ బిల్డింగ్‌లో పార్కింగ్ సౌకర్యాలు కల్పించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. దుర్గగుడితో పాటు రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలను కూడా మాస్టర్ ప్లాన్లను రూపొందించి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తే ద్వారకా తిరుమల, మోపిదేవి, కాణిపాకం, శ్రీకూర్మం, అరసవెల్లి వంటి దేవాలయాలు అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమల తరహాలో వాస్తుకు అనుగుణంగా దుర్గగుడిలో ప్రసాదాల పోటు ఆగ్నేయంలో నిర్మిస్తామన్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తుల వాహనాలు జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సుమారు 400 కార్లు పార్కింగ్ చేసేందుకు వీలుగా కనకదుర్గ నగర్‌లో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కనకదుర్గ నగర్‌లో టోల్ ప్లాజా తరహాలో పటిష్ట పరిశీలన తర్వాత మాత్రమే భక్తులు

(మిగతా 6లో)

పొదుపుదారులకు 'వెల్ఫేర్ అండ్ ఎస్టేట్స్' కుచ్చుటోపీ

హనుమాన్ జంక్షన్ వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మండల కేంద్రమైన బాపులపాడుతో ఓగిరాల, ఆరుగొలను గ్రామాల్లో ప్రజల నుండి పొదుపు పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి నుండి ఒక్కో రకంగా వసూలు చేసింది. ఆర్థిక స్థితి ఆధారంగా నెలకు 1000 రూపాయల నుండి రూ.5 వేల వరకూ కట్టించుకుంది. రసీదులు, బాండ్లను పొదుపుదారులకు ఇచ్చి బాండ్ మెచ్యూరిటీ మూడేళ్లు, ఐదేళ్లు గడువు పెట్టింది. ఆ తర్వాత పొదుపుదారులకు కట్టిన డబ్బుకు అదనంగా కలిపి ఇస్తామని, తమ సంస్థ అమ్మలాంటిదని, మీరు తమ బిడ్డల్లాంటి వారని నమ్మబలికి మోసపూరితంగా ఆయా గ్రామాలకు చెందిన వారినే ఏజెంట్లుగా ఎంపిక చేసుకుంది. ఏజెంట్ల ద్వారా సంస్థలో సభ్యులను చేర్చుకుని, ఒకరు మరో ఐదుగురితో చేసి (మిగతా 6లో)



బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు శ్రీనివాసరావు, బాలి తదితరులు



రైతు బజార్‌ను ప్రారంభించి కూరగాయలు కొనుగోలు చేస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

రైతులకు అండగా ప్రభుత్వం

రైతు బజార్ ప్రారంభోత్సవంలో మంత్రి కాకాణి

ప్రజాశక్తి-విజయవాడ : రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి వారిని అన్ని విధాలా ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.98.24 లక్షల అంచనాతో నిర్మించిన కృష్ణలంక రైతు బజార్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్ల ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వినియోదారులకు అందుబాటులో ఉండేలా కొత్త రైతుబజార్లను ఏర్పాటు చేయడం, విస్తరించడం, నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆధునీకరించడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 రైతు

(మిగతా 6లో)

70 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పుల్లగూర ప్రభాకరరావు క్లినిక్ లో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పుట్టగుంట సతీష్ కుమార్ హెల్త్ ఫౌండేషన్ మరియు విజయవాడ కు చెందిన ఆంధ్ర హాస్పటల్ ఆరోగ్య జ్యోతి సంయుక్త సహకారంతో వైద్య శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ జెండర్ డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు తెలిపారు. ఆంధ్ర హాస్పటల్ వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ అచ్యుత్ బాబు తదితర సిబ్బంది రక్తపోటు, బిపి, షుగర్, గుండెకు సంబంధించిన వ్యాధులపై పరీక్షలు, ఎండోస్కోపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లాయన్స్ క్లబ్ సభ్యులు కాలవ సీతారామాంజనేయులు, సఃదుల సోమశేఖర్, మంగినేని ఏడుకొండలు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు ఎల్‌బిఆర్‌సిఇలో పోటీలు

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక సాంస్కృతిక ఉత్సవ లక్ష్య కార్యక్రమం బుధవారం జరుగుతుందని ఎల్‌బిఆర్‌సి కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు సాంకేతిక విభాగంలో నిపుణ, మేధా, సజన, ప్రజ్ఞ, సాంస్కృతిక, విభాగంతో పాటు మొత్తం 54 విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. ఇప్పటివరకు వివిధ కళాశాలలకు చెందిన 2500 మంది రిజిస్టర్ అయ్యారన్నారు. ఈ కార్యక్రమానికి జయప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

అయ్యప్పస్వామి దేవస్థానంలో చోరీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని అయ్యప్పనగర్‌లో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో సోమవారం రాత్రి చోరీకి దుండగులు ప్రయత్నించారు. మెయిన్ గేటు తాళాలు పగలగొట్టిన లోపలికి ప్రవేశించిన దుండగులు ఆలయంలో పలు గదుల తాళాలను, హుండీలను పగలగొట్టి చోరీకి యత్నించారు. ఇటీవల ఆరట్టు ఉత్సవం సందర్భంగా వచ్చిన కానుకలను అపహరించుకొని వెళ్లారు. గర్భాలయం తాళం పగలగొట్టేందుకు విఫల ప్రయత్నం చేశారు. గర్వాలయం ముందున్న హుండీలోనూ డబ్బులు చోరీకి ప్రయత్నం చేశారు. సుమారు 15 వేల రూపాయల వరకు యాత్రికులు సమర్పించిన కానుకలు అపహరణకు గురైనట్టు దేవస్థానం ధర్మకర్త చౌడవరపు మల్లికార్జునరావు తెలిపారు. దేవస్థానం కమిటీ ఫిర్యాదు మేరకు జగ్గయ్యపేట ఎస్సై బీవీ రామారావు దేవస్థానానికి సందర్శించి చోరీ జరిగిన విధానాన్ని పరిశీలించారు.

వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కషి విజ్ఞాన కేంద్రం నందు మంగళవారం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ ఎం రాజనర్సింహ రైతులు సకాలంలో ఫోన్‌లో వాతావరణ ఆధారిత వ్యవసాయం సలహాలు, సూచనలు గురించి తెలుసుకొనుటకు మేఘదూత్ యాప్ ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వాతావరణంలో వచ్చే మార్పులను ముందుగా గ్రహించి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అమ్రితసాయిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

ప్రజాశక్తి కంచికచర్ల: పరిటాల సమీపంలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్ కు చెందిన యస్ వై యస్ ఆర్ యస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె. రామ్మోహన రావు తెలిపారు.. కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బీ టెక్ మరియు యం సీ ఏం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 27 మందిని కంపెనీ తరుపున సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్‌గా ఎంపిక చేసి రూ.2 .2 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు.తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ కరెస్పాండంట్ కె.రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ పి. చిరంజీవి అభినందించారు.



కెఎల్ వర్సిటీకి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విద్యార్థులకు నైపుణ్య అభివద్ధిని అందించడంలో కెఎల్ విశ్వవిద్యాలయం అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నుండి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు లభించిందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ తెలిపారు. విజయవాడ లోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అంతర్జాతీయ, జాతీయ కంపెనీలలో ప్లేసెమెంట్స్ వచ్చేలా, అలాగే ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేలా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని వీటి ఫలితంగానే గత విద్యా సంవత్సరంలో ప్లేసెమెంట్స్ కోసం శిక్షణ పొందిన విద్యార్ధులు వంద శాతం ఉద్యోగాలను పొందారని, అలాగే తమ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న అనేకమంది అద్యాపకులకు , మెంటార్లకు కూడా ఆయా రంగాలలో ఎక్స్ లెన్స్ అవార్డులు కూడా రావడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ నెల 23న న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో భారత ప్రభుత్వ విద్య మరియు నైపుణ్యాభివద్ధి మంత్రిత్వ శాఖ ఛైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై కెఎల్ విశ్వవిద్యాలయానికి ఆలిండియా మొదటి ర్యాంకును ప్రదానం చేసినట్లు తెలిపారు. నైపుణ్యాభివద్ధి విబాగం డీన్ డాక్టర్ ఎ.శ్రీనాధ్ మాట్లాడుతూ ఇంటర్న్ షిప్ లు, ఉద్యోగాల కల్పనల ఫలితాలలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న సంస్థగా 2022 కు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కెఎల్ విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న అధ్యాపకులు ఉత్తమ అవార్డులను పొందినట్లు ఆయన ప్రకటించారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న నైపుణ్య అభివద్ధి, ఇంటర్న్ షిప్ లకు, ఉద్యోగాల కల్పనల ప్రక్రియకు మార్గదర్శకత్వం వహించి, ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి , ప్రతి విద్యార్థికి అవసరమైన శిక్షణను సకాలంలో పూర్తి చేయడం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి, ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ ఎక్సలెన్స్ అవార్డును అందుకోగా, నైపుణ్య అభివద్ధి మరియు విద్యార్ధుల పురోగతి డీన్ డాక్టర్ ఎ శ్రీనాథ్ కి డీన్ ఎక్సలెన్స్ అవార్డు లబించింది. విశ్వవిద్యాలయ మెంటార్లు డా. చందన్, డాక్టర్ నిలు సింగ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చందన్, పాలో ఆల్టోకు 2022వ సంవత్సరాని ఉత్తమ భోదనా మరియు మెంటర్లుగా అవార్డు పొందారని తెలిపారు. అదేవిధంగా కెఎల్ హైదరాబాదు క్యాంపస్ లో మెంటార్‌లుగా వ్యవహరించిన అధ్యాపకులు ఎడబ్ల్యుఎస్‌కు సిఎస్ఇ ప్రొఫెసర్ డాక్టర్ కె శ్రీనివాస్, డాక్టర్ సిహెచ్ రాధికా రాణి, జూనిపర్ లకు కూడా ఉత్తమ బోధన మరియు మెంటార్లు గా అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్, డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించండి : కల్యాణ్



ప్రజాశక్తి-మైలవరం: భూ కబ్జాదారులు నుండి దళితుల భూములకు రక్షణ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ కోరారు. మైలవరంలో పేదలకు చెందిన భూములలో భూపొరాట కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం రెవెన్యూ పరిధిలోని ఆర్ఎస్ నెంబర్ 321, 310-15లలో సుమారు 80 ఎకరాలు భూమి 1977లో దళిత పేదలకు పంపిణీ చేశారన్నారు. కొంతమంది పెద్దలు ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూముల్లోకి పేదలను వెళ్ళనీయకుండా తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ పేదల కోసం భూమిని ఎవరైనా ఆక్రమించిన అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది పెత్తందారులు, పెద్దలు సర్వే నంబర్లు మార్చి పేదల భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములను సర్వే చేసి దళితుల భూములను వారికే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాజరు, యోహాను, పిఎస్ సుబ్బారావు,జానీ, సాగు చేసుకుంటున్న దళిత పేద రైతులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షునిగా కాజా

ప్రజాశక్తి-గంపలగూడెం: ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షునిగా గంపలగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి కాజా రవికుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ విశిష్ట బాధ్యతను తనవంతు విధిగా నిర్వహిస్తానని తెలిపారు. కాజా రవి పదవి బాధ్యతలపై పలువురు హర్షం తెలిపారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ చినసత్యం బాబు, మాజీ అధ్యక్షుడు కొత్తగుండ్ల నరసింహారావు, గోల్డ్ వ్యాపార అసోసియేషన్ కార్యదర్శి తాటికొండ నరసింహాచారి హర్షం వ్యక్తం చేశారు.



ధాన్యం కొనుగోలు చేయాలి : సైదులు

ప్రజాశక్తి-చందర్లపాడు: కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో చందర్లపాడు మండలం తోటరాలపాడు, చింతలపాడు గ్రామాలలో ధాన్యం కొనుగోలును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమాలు సైదులు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రకటించిందని ఆచరణలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు, కౌలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆర్ బి కే నిర్ధారించిన తేమ శాతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి, కావలసినన్ని గోని సంచులు రైతులకు అందజేయాలి. కాటా వేసిన వెంటనే రవాణా చేసి మిల్లులకు పంపించాలి, ఈ క్రాఫ్ట్ ను సడలించి కౌలు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి, ధాన్యం తోలిన ఏడు రోజులలో రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలి, ధాన్యం కాటా రవాణా ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలి , కౌలు కార్డుతో సంబంధం లేకుండా కౌలు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పొడిల సీతయ్య, గూడూరు వీరయ్య, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జోనల్ ఆర్గనైజర్‌గా ఆనందకుమార్ నియామకం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన సంఘముల సమాఖ్యకు జోనల్ ఆర్గనైజర్‌గా ఇబ్రహీంపట్నంకు చెందిన మడుపల్లి ఆనందకుమార్ నియామకం అయ్యారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు వేముల కృష్ణఆనంద్ అందజేశారు. రెండు సంవత్సరాల పదవీకాలంలో జిల్లాలో గల ఆర్యవైశ్య యువజన సంఘాల అభివృద్ధికి జిల్లా సమాఖ్య పటిష్టతకు కృషి చేస్తానని ఆనందకుమార్ తెలిపారు.



తప్పులు సరి చేసేందుకే భూముల రీసర్వే : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల: భూముల రికార్డుల్లో తప్పులు లేకుండా చేయటం కోసం ముఖ్యమంత్రి సమగ్ర భూరక్ష, భూ యాజమాన్య హక్కు పధకం ద్వారా రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. మండల పరిధిలోని పరిటాల గ్రామంలో మంగళవారం పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూహక్కు పత్రల పంపిణీ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ వి. రాజకుమారి అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జెని నుపూర్ అజయ్ కుమార్, నందిగామ ఆర్డీవో రవీంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత రైతుల నుంచి భూమిపై హక్కుల గురించి ఫిర్యాదులు అందటం వల్ల ఈయొక్క భూ రీ సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేష్లో 100 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు భూమి రీ సర్వే చేయలేదని, వాస్తవానికి 30 సంవత్సరాలకు ఒక్కసారి భూ రీ సర్వే చేయల్సి ఉందన్నారు. అంతేకాకుండా ఇప్పుడు జరిగిన రీ సర్వే అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూ రీ సర్వే చేయటం జరిగిందన్నారు. ఈ సర్వే వల్ల రైతులకు రికార్డులో తప్పులు ఉండవన్నారు. రికార్డులను డిజిటలైజ్ చేయటానికి ఈ సర్వే జరుగుతుందన్నారు. జెసి మాట్లాడుతూ కంచికచర్ల మండలం పరిటాల గ్రామ రెవిన్యూ ఏరియాలో రీ సర్వే పూర్తి చేయటం జరిగిందన్నారు. పరిటాల గ్రామానికి సబంధించి సర్వే చేయక ముందు 6201 ఎకరాలు ఉండగా, రీ సర్వే అనంతరం 6183.19 ఎకరాలు భూమి ఉన్నట్లు సర్వేలో వచ్చిందన్నారు. ఇందులో 476 మంది రైతులు హద్దుల తగాదాలు పరిష్కారం చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సర్వే అధికారి యస్.రవీంద్రప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీవో బాలశంకర్, డీటీ నాగుల్ మీరా, సర్వేయర్ బసవరావు, జెడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఎంపీపీ బషీర్, పరిటాల గ్రామసర్పంచ్ యద్దనపూడి ఆనంద జోష్ను పాల్గొన్నారు.



విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

గుడివాడ : ఇటీవల జరిగిన హెలాపురి లయన్స్ క్లబ్ అండ్ సర్వీసెస్ ట్రస్టు అధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్య పోటీల్లో సబ్ జూనియర్స్ విభాగంలో విశ్వభారతి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు జి.దామిని, వై.వర్షిణిలు ప్రథమ బహుమతులు, స్వర్ణపతకాన్ని, కె.పవనశ్రీ కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు పాఠశాల ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక విశ్వభారతి పాఠశాలలో విద్యర్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యర్థులు చదువుతో పాటు కూచిపూడి, జానపద, శాస్త్రీయ నృత్యంలో ప్రతిభను చాటుతున్నారన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న పొట్లూరి శ్రీమన్నారాయణ

2న ఉత్తర ద్వార దర్శనం

ఘంటసాల : శ్రీకాకుళం గ్రామంలోని శ్రీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీకాకుళేశ్వరస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా జనవరి 2న శ్రీ స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.ఎస్.చక్రధరరావు మంగళవారం తెలిపారు. సోమవారం ఉదయం 4 గంటలకు సుప్రభాతం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ ఆరాధన, శ్రీ స్వామివారికి, అమ్మవార్లకు సహస్ర నామార్చన, ఉదయం 10.08 నిముషాలకు శ్రీ స్వామివార్లకు ఆస్థాన పూజ కార్యక్రమం, 11.16 నిముషాలకు స్వామివార్ల ఉత్తర ద్వార దర్శనం, గరుడ వాహనంపై గ్రామోత్సవం, మధ్యాహ్నం 1 గంటలకు శ్రీ స్వామివారి తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటలకు నిత్య పూజ కార్యక్రమం, తీర్థ ప్రసాద వినియోగం, రాత్రి 8 గంటలకు రాజాధిరాజంపై గ్రామోత్సవం జరుగుతాయని ఆయన తెలిపారు. ఆర్టీసీ డిపో వారు అవనిగడ్డ, చల్లపల్లి నుంచి శ్రీకాకుళంకు ప్రత్యేక బస్సులు నడుపుతారని ఈవో ఎన్.ఎస్.చక్రధరరావు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన

ఘంటసాల : ఘంటసాలలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వెంకట సుబ్బారావు మంగళవారం పరిశీలించారు. వ్యవసాయ శాఖ సహాయకులు శ్రీనివాస్, రేవతిలను ధాన్యం కొన గోళ్ల ప్రక్రియ ఏలా సాగుతుందని ఎండివో అడిగి తెలుసుకున్నారు. రంగుమారిన ధాన్యం కొనుగోళ్లకు జిల్లా స్థాయి అధికారుల నుంచి ఏమైనా ఆదేశాలు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో వరి కుప్పలు వేయటం కారణంగా రంగుమారిన ధాన్యం కొంత మేర రావటం ఆలస్యవే పైనట్లు విషయం ఎండివోకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

సెనెట్ హాలు ప్రారంభం

మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయంలో మంగళవారం నూతనంగా ఆధునికరించిన సెనేట్ హాల్‌ని విశ్వ విద్యాలయం ఉప కులపతి కే బి చంద్రశేఖర్ ప్రారంభించారు. దినికి చంద్ర శేఖర్ ఆజాద్ సెనేట్ హాల్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం రామిరెడ్డి, బోధన, భోధనేతర సిబంది పాల్గొన్నారు.



హాలును ప్రారంభిస్తున్న విసి కె.బి.చంద్రశేఖర్

తెలుగు భాష పరిరక్షణే ధ్యేయం : మండలి

అవనిగడ్డ : ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు దేశ విదేశాల నుండి 1600 మంది ప్రతినిధులు హాజరుకావటంతో ఘనంగా జరిగాయని మాజీ ఉపసభాపతి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. అవనిగడ్డలోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు భాషా పరిరక్షణ బాధ్యత తీసుకోవాల్సిందిగా జన బాహుళ్యాన్ని ఏకగ్రీవంగా కోరిన సమాచారం ప్రజలకు చేరిందన్నారు. మనం మాట్లాడే వాడుక భాష పెను ప్రమాదంలో ఉన్నదని తెలుగు వాడకంలో ఉంటేనే భాష సజీవంగా ఉంటుందనే గ్రహింపు తెలుగువారిలో కలిగించడానికి ఈ మహాసభలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. తెలుగు పత్రికలు ఈ విషయంలో నిర్వహించిన పాత్ర గణనీయమైనదన్నారు. సహకరించిన సంపాదకులు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. యువ రచయితలు, ఉపాధ్యాయులు ఈ సభల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారని వివరించారు. మహిళా ప్రతినిధులు తమ గళాన్ని వినిపించారన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర అనే అంశంపై ప్రధానంగా జరిగిన సదస్సులలో వివిధ రంగాలకు చెందిన రచయితలు, హెచ్చుమీరుతున్న వాణిజ్య సంస్కృతి పట్ల ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత గురించి విస్తతంగా చర్చించారన్నారు. మూడు వేదికల పైన సమాంతరంగా 30కి పైగా సదస్సులు, కవి సమ్మేళనాలు, వివిధ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయన్నారు. జాతీయ ప్రఖ్యాతి పొందిన యువ అష్టావధానులతో అద్భుత అవధానం 15 మంది కవులతో గజల్స్, కళా రత్న కెవి సత్యనారాయణ బృందం నిర్వహించిన అముక్తమాల్యద నృత్య రూపకం ఆకట్టుకున్నాయన్నారు. విదేశీ ప్రతినిధుల కోసం రాష్ట్రేతర ప్రతినిధుల కోసం వేర్వేరు సదస్సులు జరిగాయన్నారు.



మాట్లాడుతున్న విశ్వమోహన్

పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఉయ్యూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఏపీ ఆర్ పి ఏ ఉయ్యూరు డివిజన్ ప్రథమ మహాసభ స్థానిక నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీ విశ్వమోహన్ అధ్యక్షతన జరిగింది. ఉయ్యూరు ప్రాంతంలోని ఈపీఎఫ్, కెసిపి ,ఆర్టీసీ, డైరీ, ఇతర రంగాలకు సంబంధించిన పెన్షనర్లు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఏ శాస్త్రి మాట్లాడారు. ఈపీఎఫ్ పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారానికి పెన్షనర్లందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు జిపి రామస్వామి, ఎస్ బాల గంగాధర్ పాల్గొన్నారు. ఈ సమావేశ అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కేవీ విశ్వమోహన్, ఉపాధ్యక్షులు జి జను, ప్రభాకర్ రెడ్డి ,కార్యదర్శిగా ఎం ఎం వి ప్రసాద్, సహాయ కార్యదర్శిగా ఎస్ బాలగంగాధర్, అబ్దుల్ బారి ,రాజేశ్వరరావు, కోశాధికారిగా టి బాబురావు , కమిటీ మెంబర్లుగా వై వెంకటేశ్వరరావు, టీవీ సత్యనారాయణ, కే సాంబశివరావు, ఎన్ దుర్గారావుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కసుకుర్తి రాజా సేవలు అభినందనీయం : అంజయ్యచౌదరి



సైకిల్‌షెడ్డును ప్రారంభిస్తున్న డాక్టర్ వల్లభనేని వంశీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

దబ్బులు ఉన్నా సాయం చేసే గుణం అందరికీ ఉండదనీ, కొందరికే ఉంటుందని, అలాంటి వారిలో తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్ కసుకుర్తి రాజా సేవలు స్ఫూర్తిదాయకమని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. విదేశాల్లో స్థిరపడిన జన్మభూమి పట్ల మమకారంతో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో తానా అధ్వర్యంలో ప్రవాసాంధ్రులు చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనవి కొనియాడారు.బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ హైస్కూల్‌లో తానా కమ్యూనిటి సర్వీసెస్ కోఆర్డినేటర్ కసుకుర్తి రాజా సుమారు రూ.8లక్షల సొంత నిధులతో నిర్మించిన సైకిల్ షెడ్డుని తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి పలువురు ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ప్రారంభించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, రైతులు స్పేయర్లు , కిట్లు , దుప్పట్లు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయరాలు నిర్మల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తానా ఆధ్వర్యంలో మన ప్రవాసాంధ్రులు విదేశాల్లో స్థిరపడిన జన్మభూమికి ఎన్నో ఏళ్ల నుంచి చేస్తున్నారని ఎమ్మెల్యే వంశీ కొనియాడారు. లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ కసుకుర్తి రాజా నాలుగున్నర దశాబ్దాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి జన్మభూమిలో మెగా క్యాన్సర్ క్యాంపు ,వైద్య శిబిరం ,కంటి వైద్య శిబిరం , రైతు కోసం అనాధ పిల్లలకు దుస్తులు ,పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నగేష్ జడ్పిటిసి గంగాభవానీ, నక్కా గాంధీ , అవిర్నేనే శేషగిరి, చిలకపాటి పద్మనాభం , హెచ్ ఎం నిర్మల, సర్పంచ్ పిల్లా అనిత , గూడవల్లి రత్న సుధాకర్, కలపాల రాజబాబు , అత్మూరి బాలాజీ, కోడేబోయిన బాబీ, పిపిసిఎస్ ఛైర్ పర్సన్ అల్లాడి ధెరిస్సా. పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మద్ది రామమ్మ, వైస్ ఛైర్మన్ చందు రాజా, ఎంపీపీ చందురమాదేవి, ఎంపిటిసీలు దూసరి నిర్మల, అమతపల్లి సూర్యానారాయణ , పూర్వ విద్యార్థి లింగమనేని రాజారావు, ఎంపిడిఓ ప్రభాకారావు, ఏఈ జయరాజు, ఈవో శ్యామలరావు, పిల్లా రామారావు, ఉపసర్పంచ్ లంకఅజేయ్ రాయి శివపార్వతి తోమంద్ర రమేష్ మోర్ల, అంజనేయులు ,గండి చిన్నారావు పాఠశాల ఉపాధ్యాయులు , వివిధ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

జనసేన పొలం బాట

అవనిగడ్డ : మాండూస్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు జనసేన పార్టీ పొలం బాట పట్టింది. మంగళవారం దక్షిణ చిరువోల్లంక, రామచంద్రాపురం గ్రామాల్లో వీరు పర్యటించారు. వర్షాల కారణంగా మాగాణి పొలాలతోపాటు మెట్ట పంటలు కూడా దెబ్బతిన్నాయని ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందక రైతులు బాధలో ఉన్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గుడివాక శేషుబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, పార్టీ నాయకులు బచ్చు మురళీకృష్ణ, గోపాలకృష్ణ, తుంగల నరేష్, బొప్పన పృధ్వీ, గుగ్గిలం అనిల్, బ్రహ్మంశ్రీ భాస్కర్, రోహిత్, గిరీష్, దాసినేని శివ, కమ్మిలి సాయి భార్గవ, బసవయ్య, గౌస్ కాటమ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్ర పురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబులు, జిల్లా పరిషత్ నిధులతో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీచేశారు. మండల రెవెన్యూ కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ భవనం ప్రారంభోత్సవానికి జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కోడూరు మండలం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ, కోడూరు పిఏసిఎస్ అధ్యక్షులు పరిశ్రమ మాధవరావు, వైసీపీ రైతు భాగం కార్యదర్శి కొండవీటి వెంకటనారాయణ, స్థానిక ఎంపీటీసీలు, కోడూరు హై స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ట్యాబులను పంపిణీచేస్తున్న ఉప్పాల హారిక, సింహాద్రి రమేష్‌బాబు

నిరుపేదలకు అన్నదానం

గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో మంగళవారం వల్లభనేని సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో వందమంది నిరుపేదలకు అన్నదానం చేశామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఫణి గోపాల్ , గుత్తికొండ బోస్, వైఎస్ఆర్సీపీ ప్రసాద్, పి రవికుమార్, సుబ్బారావు చౌదరి, రామకష్ణ, జంగం మోహన్ రావు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్పైసెస్ బోర్డు సభ్యునిగా ఎంపి బాలశౌరి

మచిలీపట్నం అర్బన్ : స్పైసెస్ బోర్డు సభ్యునిగా బందరు ఎంపీ బాలశౌరి ఎన్నికయ్యారు. సభ్యుల ఎన్నికల ఫలితం మంగళవారం న్యూఢిల్లీలోని స్పైసెస్ బోర్డు కమిటీశాఖ వెల్లడించింది. సుగంధ ద్రవ్యాల బోర్డుకు ఇద్దరు సభ్యుల ఎన్నికకు సంబంధించి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. స్పైసెస్ బోర్డు చట్టంలోని నిబంధనలకు లోబడి, బోర్డు సభ్యులుగా పనిచేయడానికి ఎన్నికైన ఇద్దరు లోక్ సభ సభ్యులలో మచిలీపట్నం ఎంపి బాలశౌరి ఒకరు. బోర్డు సభ్యునిగా ఎన్నిక పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదివాడ రాము, రొండి కృష్ణ యాదవ్, మహ్మద్ పాషా, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టర్ అభినందన

కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా నుంచి వివిధ క్రీడల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభినందించారు. మంగళవారం స్పందన సమావేశపు మందిరంలో ఆయన క్రికెట్, చెస్, సాఫ్ట్ బాల్ క్రీడల్లో రాణించి జిల్లా నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన అండర్-17 కేటగిరీ విద్యార్థులను అభినందించారు. క్రికెట్ విభాగంలో గిలకలదిండి మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి నలుగురు బాలికలు, చెస్ విభాగంలో స్థానిక నిర్మలా హైస్కూల్ నుంచి ఒక బాలిక, సాఫ్ట్బాల్ విభాగంలో ఘంటసాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒక బాలుడు ఎంపికైనట్లు తెలిపారు.

డ్రగ్స్ రహిత ఎపినే లక్ష్యం

రాష్ట్ర స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-వన్‌టౌన్: డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏపీ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు చెప్పారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్‌ను శూన్యం చేసుకోవద్దని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, ఏపీ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా డివిజన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 'యాంటీ డ్రగ్ డ్రైవ్' అంశంపై సదస్సును కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదన్నారు. ఈ దశలో మత్తుకు అలవాటు పడితే ఆ జీవితం చెడుబాట పడుతుందన్నారు. మత్తుకు దూరంగా ఉండే విధంగా యువతను చైతన్యవంతం చేసేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. యువత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధనకు పాటుపడాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా ఏఈఎస్ డి.ప్రభాకరరావు మాట్లాడుతూ యువత విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన ఉపాధిని పొందాలన్నారు. ఆ దిశగా తమ ప్రయాణం కొనసాగాలని సూచించారు. ఎస్ఈబీ భవానీపురం సీఐ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి తప్పుడు అడుగులు వేసినా వారి జీవితం తీవ్రంగా ప్రభావితమవుతుందన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ యువత ఏమాత్రం తప్పటడుగులు వేసి మత్తుకు అలవాటు పడితే దేశాభ్యున్నతి సైతం కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రొగ్రామ్ ఆఫీసర్ వి.శేషగిరిరావు స్వాగతం పలకగా, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు డి.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు తదితరులు ప్రసంగించారు.



మాట్లాడుతున్న ఎపి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో శ్రీనివాసరావు



అమరావతి బాలోత్సవం కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విద్యార్థులలో సృజనాత్మకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసే ప్రక్రియలో భాగంగా అమరావతి బాలోత్సవం 5వ పిల్లల పండుగ ప్రారంభం కానున్నట్లు బాలోత్సవ కమిటీ సభ్యులు పెట్ల కామేశ్వరరావు తెలిపారు. కొండపల్లి క్రాంతి హైస్కూల్‌లో జరిగిన బాలోత్సవం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కామేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివే వాతావరణం కావాలన్నారు. పిల్లల మానసిక వికాసాన్ని ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ హస్పటల్ డాక్టర్ మామిడి శీతారామారావు మాట్లాడుతూ ఉరుకులు పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీనపడ్డాయన్నారు. పిల్లలలో విశాల భావనలు పెరగటానికి అమరావతి బాలోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. అమరావతి బాలోత్సవ్ కార్యదర్శి వెనిగళ్ళ మురళీమోహన్ మాట్లాడుతూ జనవరి 29, 30, 31 తేదీల్లో జరిగే బాలోత్సవంలో 41 అకడమిక్ 16 సాంస్కృతిక విభాగాలలో 57 రకాల పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలు పియస్‌సియమ్‌ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విజయవాడలో జరుగుతాయన్నారు. జనవరి 23లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 6305954249 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ, జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు యస్‌కె సర్దార్ సాహేబ్, కార్యదర్శి యస్ నాగరాజు పాల్గొన్నారు.

ఎన్ఎంయు దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి డిపోలో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని మంగళవారం సిసిఎస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం అనంతరాములు ప్రారంభించారు. ఈ శిబిరాన్ని రీజనల్ ప్రెసిడెంట్ డివిరావు సందర్శించారు. జాయింట్ సెక్రటరీ శేషగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ జె ఆంజనేయులు పర్యవేక్షించారు. ఈ దీక్షా శిబిరంలో మంగళవారం జె శ్రీనివాసరావు, అహ్మద్, శేఖర్‌మూర్తి, వెంకటేశ్వర్లు, నాగలింగం, రాము నిరాహరదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఓటిలు చెల్లించని డ్యూటీలను స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా మార్చాలన్నారు. వివిధ రూట్లలో సర్వే చేసి సరిపడా రన్నింగ్ టైములు ఇవ్వాలి కెయమ్‌పియల్ మరియు ఈపికెలలో కౌన్సిలింగ్ పేరిట వేధింపులు ఆపాలని కోరారు. కేంద్ర కార్యాలయం ఇచ్చి 19 సర్క్యులర్ అమలు చేయాలి ఎన్‌ఓయులో ఉన్న దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి పి శ్రీనివాసరావు, అధ్యక్షులు ఎంసిహెచ్ మోహన్, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ సాంబశివరావు పాల్గొన్నారు.



'మండల కేంద్రం మార్పును ఉపసంహరించుకోవాలి'



ప్రజాశక్తి-వీరులపాడు: గత 37 సంవత్సరాలుగా ఉన్న వీరులపాడు మండల కేంద్రాన్ని అకస్మాత్తుగా జుజ్జూరుకు తరలించడం సరికాదని, వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. మండల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గత 12 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షను మంగళవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం అభివృద్ధి జరగడంలేదని సాకు చూపించి ఎమ్మెల్యే అతని సోదరుడు మండల కేంద్రాన్ని జుజ్జూరు ప్రాంతానికి తరలించాలని చూస్తున్నారన్నారు. కేవలం జుజ్జూరులో ఉన్న అటవీ, బంజర భూములను ఆక్రమించుకోవడం కోసమే మండల కేంద్రాన్ని మారుస్తున్నారని విమర్శించారు. ప్రాంతాల మధ్య ప్రజల మధ్య విభేదాలు సృష్టించే పద్ధతిలో కాకుండా అభివద్ధి గురించి ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మాజీ సర్పంచ్ వట్టి కొండ చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు ఎం ప్రకాష్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు వెంకటసుబ్బారావు, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి లంక గోవిందరాజులు, తాటి పైడియ్యా, వి.రాధకష్ణ, వట్టికొండ పార్థసారథి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎసిపి రమేష్

అంతరాష్ట్ర దొంగ అరెస్టు

ప్రజాశక్తి-మైలవరం: పగలు రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు మైలవరం ఏసిపి ఎం.రమేష్ తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 10వ తేదీన జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన బుడ్డి రాంబాబు ఇంటిలో ఎవరూ లేని సమయంలో పగటిపూట ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు నగలు, రూ.52 వేల నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేశారన్నారు. మైలవరం సిఐ ఎల్.రమేష్ ఆధ్వర్యంలో ప్రేత్యక బృందాలు ఏర్పాటు చేసి నేరస్తుల కోసం గాలిస్తున్న సమయంలో మైలవరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుల వద్ద నుండి ఒక బంగారు నల్లపూసల గొలుసు, ఆరు బంగారు గాజులు, ఒక ఉంగరం, 30 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. అమలాపురం జిల్లా పి.గన్నవరం మండలంకు చెందిన చీకట్ల లక్ష్మణ్ పగటిపూట దొంగిలించిన సొత్తును భార్య విజయలక్ష్మికి ఇచ్చేవాడని తెలిపారు. ప్రస్తుతం లక్ష్మణ్ మైలవరం మండలం బొర్రగూడెం గ్రామంలో 10 రోజుల నుండి ఇల్లు అద్దెకి తీసుకుని నివాసం ఉంటున్నాడని తెలిపారు. లక్ష్మణ్‌ను విచారిస్తున్న సమయంలో అతని వద్ద 150 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చోరీ కేసును చేధించిన కానిస్టేబుల్ సురేష్, వెంకట్రావు, శ్రీనులను ఎసిపి అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రమేష్, మైలవరం, జి కొండూరు ఎస్సైలు రాంబాబు, ధర్మరాజులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న సొత్తు



విద్యాభివృద్ధికి కృషి

ఎంఎల్‌ఎ జగన్మోహనరావు

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్ కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం పరిటాల జిల్లా పరిషత్ హైస్కూల్ లో 8 వ తరగతి చదివే 81 మంది విద్యార్థులకు మంగళవారం ఆయన ట్యాబ్ లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శర్మ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జోష్ణ, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మార్త రజని శ్రీనివాస్, ఎంఈఓ యల్ చిట్టిబాబు, తహాశీల్దార్ వి రాజకుమారి, యంపీడీఓ కె బాల శంకరరావు, నాయకులు చింతా రవీంద్ర పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై అంథకారం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విజయవాడ-చత్తీస్‌గడ్ జాతీయ రహదారి ఇబ్రహీంపట్నం నుండి కొండపల్లి వరకు చిమ్మచీకటిలో ఉండటం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన డాక్టర్ నార్ల తాతారావు విద్యుత్ కేంద్రం ఉన్న ప్రాంతంలో సైతం చీకట్లు కమ్ముకున్నాయి. ఎన్‌టిటిపియస్ కొండపల్లి పారిశ్రామికవాడలోను ఇబ్రహీంపట్నం కొండపల్లి విజయవాడలలో బతుకుతెరువు కోసం పనుల మీద వెళ్లి రాత్రి సమయంలో ఇళ్లకు చేరుకొనే అనేక మంది కార్మికుల ఉద్యోగుల వ్యాపారుల విద్యార్థుల జీవితాలలో చీకట్లు కమ్ముకునే పరిస్థితి కనబడుతుంది. నిత్యం చీకట్లలో రోడ్డు ప్రమాదాలు బాగా పెరిగిపోతున్నాయి. ఈ విషయాన్ని అనేకమార్లు స్థానికులు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళిన ప్రయోజనం శూన్యం. ఇంకో ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ఈ వెలుగులు ఆరిపోవడానికి విద్యుత్ బిల్లులు బకాయిలు ఉండటమే కారణంగా కనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఈ సమస్యపై దృష్టి పెట్టి రెండు రోజులు మాత్రం వెలుగులు అందించే ఏర్పాటు చేశారు. తరువాత కథ మామూలే చీకటిలో జీవనపోరాటం కోసం ఆరాటం అనంతరం అర్థాంతరంగా కుటుంబ యాజమానులు ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. లేదంటే క్షతగాత్రులుగా మిగిలి పోతున్నారు. మంగళవారం రాత్రి ఎ కాలనీ సెంటర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఇందుకు ప్రత్యక్ష సాక్షంగా కనబడుతుంది. ఒకరికి తలకు బలమైన గాయం కాగా మరొకరికి బలమైన దెబ్బలు తగలగా 108 వాహనం పై ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యుత్ కేంద్రం ఉన్న ప్రాంతంలో విద్యుత్ వెలుగులు విరజిమ్మేలా చేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



హైవేపై ప్రమాదంలో గాయపడిన వ్యక్తి

14 ఏళ్లుగా పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించాం : టిఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కోడూరు

టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో 14వ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను ఇటీవల ఘనంగా నిర్వహించామని టిఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు వెల్లడించారు. మంగళవారం ఆయన ప్రజాశక్తికి వివరాలు వెల్లడించారు. వేలాదిగా తరలివచ్చిన క్రైస్తవ సోదరులు, ప్రజల మధ్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. విద్యుద్దీప కాంతులతో ఐదోవార్డు ప్రాంతమంతా వెలుగొందేలా పెద్దఎత్తున ఏర్పాట్లుచేశామన్నారు. విజయవాడకు చెందిన ఆధునిక టెక్నాలజీ స్టేజిని, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయటంతో కార్యక్రమం ఆద్యంతం అత్యంత వైభవంగా జరిగిందన్నారు. గత 14 సంవత్సరాల నుండి కూడా ఈ క్రిస్మస్ వేడుకలను ఏటేటా ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలకు తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, వాక్యోపదేశకులకు, క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు ఘనంగా తెలియజేశామన్నారు. అంగరంగ వైభవంగా నిర్వహించటానికి సహకరించిన టిఎస్ఆర్ గ్రూపు, టి ఎస్ ఆర్ యూత్ సభ్యులకు తిరుపతి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా టీఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. క్రిస్మస్ వేడుకలకు వాక్యోపదేశకులుగా అంతర్జాతీయ సువార్తికులు బ్రదర్ కిరణ్ పాల్ హాజరై సందేశాన్ని ఇచ్చారన్నారు. ప్రముఖ సంగీత వర్తమానికులు ఏఆర్ స్టీవెన్సన్ అద్భుతమైన గేయాలను ఆలపించారన్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని వాక్యోపదేశకులకు నూతన వస్త్రాలు, ఆత్మీయ జ్ఞాపికులను, నూతన క్యాలెండర్లను టి ఎస్ ఆర్ చేతుల మీదుగా అందజేశామన్నారు. 14 వ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా నూతనంగా టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిఎస్ఆర్ మినిస్ట్రీస్ యూట్యూబ్ ఛానల్ ఆహ్వానితులచే ప్రారంభించామన్నారు. టి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆహ్వానితులు ఆవిష్కరించారన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ టి ఎస్ ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ని వేల మంది మధ్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరుపతి శ్రీనివాసరావు సొంతూరు పై ఉన్న మమకారంతో కోడూరు మండలంలో ప్రతి ఏడాది కూడా ఇంత పెద్ద ఎత్తున లక్షలాది రూపాయలను ఖర్చుపెట్టి, ఎక్కడా ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు నిర్వహించడం చాలా సంతోషమని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో దాదాపు 12,000 మంది పైగా క్రైస్తవ సోదరులు, ప్రజలు పాల్గొన్నారన్నారు. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా పది ఫుడ్ స్టాల్స్ ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం టీఎస్సార్ గ్రూప్ సభ్యులు టిఎస్ఆర్ గ్రూపు చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావును భారీ పూలమాలతో ఘనంగా సత్కరించారు. టిఎస్ఆర్ యూత్ సభ్యులు కూడా తిరుపతి శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించి ఆత్మీయ జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కోట కరుణకుమార్ వ్యవహరించారు. క్రిస్మస్ సందర్భంగా యూత్ కేక్ కటింగ్ ను టిఎస్ఆర్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ కనకాల బాబురావు, బీసీ సేన మైనార్టీ అధ్యక్షులు షేక్ ఆసిఫ్ పాషా, , మాదివాడ వెంకటకష్ణ (క్రిస్టియన్) వైసీపీ మండల కన్వీనర్ పరశె మాధవరావు, మద్రే గంగయ్య, మాల మహానాడు కష్ణాజిల్లా ఇంచార్జ్ దోవ గోవర్ధన్, పిట్టలంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, పాస్టర్ లాబాన్ ,కోట ప్రసాద్ యాకోబు ,వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్ , గుడివాక శేషుబాబు , బూరగడ్డ హరి నాద్ బాబు, తిరుపతి శ్రీనివాసరావు అల్లుళ్లు వేముల చిట్టిబాబు, వేముల హరీష్ ,టిఎస్ఆర్ కుమారులు రామకష్ణ ,హరికష్ణ, గ్రూపు సభ్యులు వేముల వెంకటేశ్వరరావు, తిరుపతి వీరాంజనేయులు, బడే సత్యనారాయణ ,వలి, బత్తుల శ్రీహరి ,ఉప్పు చిన్న వేంకటేశ్వరరావు, రవీంద్ర, కొండవీటి సురేష్, లంకె యుగంధర్ రావు, అద్దంకి పాండురంగారావు, పేరే శ్రీనివాసరావు, యార్లగడ్డ ఓంకార్, ఓలేటి ఆంజనేయులు తో పాటు పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కోడూరు మండల క్రైస్తవ సోదరులు, వాక్యోపదేశకులు, ప్రజలు పాల్గొన్నారు.



ముగింపు సభలో మాట్లాడుతున్న తిరుపతి శ్రీనివాసరావు

నేడు మహిళా చేయూత మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ

డ్వాక్రా మహిళల భాగస్వామ్యంతో జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్ బుధవారం సెర్ప్ సిఇఒ ఇంతియాజ్, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించనున్నారు. డ్వాక్రా సంఘాల భాగస్వామ్యంతో డ్వాక్రా సంఘ సభ్యుల యూత్ మహిళా మార్ట్‌ని అవనిగడ్డలో ఏర్పాటు చేశారు. అవనిగడ్డ మండలంలోని 8800 మంది స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక సహాయంతో ఈ చేయూత మహిళ మార్ట్ నెలకొల్పారు. ఒక్కో సభ్యురాలు నుంచి రూ.200 షేర్ ఘనంగా మరో రూ.5,00,000 రుణంగా తీసుకొని మొత్తం రూ.22 లక్షల పెట్టుబడితో ఈ మార్ట్ ను ఏర్పాటు చేశారు. డ్వాక్రా గ్రూపుల నుంచి 12 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. వీరిలో ఐదుగురు ఆఫీసు బేరర్లుగా ఉంటారని డ్వాక్రా సంఘ సభ్యులకు కుటుంబాలకు చెందిన ఐదుగురికి ఈ మార్ట్‌లో ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. వచ్చే లాభాలను ప్రతి ఏటా సభ్యులకు పంచనున్నారు ఐటిసి హెచ్ యు ఎల్ పి అండ్ టి వంటి ప్రధాన బ్రాండ్ కంపెనీల వస్తువులతో పాటు స్థానికంగా మహిళలు తయారుచేసిన ప్రత్యేకమైన అప్పడాలు, కారం, పచ్చళ్ళు, జ్యూట్ బాక్సులు ఈ మార్ట్ లో విక్రయించనున్నారు. ప్రతి కొనుగోలుపై తగ్గింపు రేట్లు ప్రతి వస్తువుపై ఐదు నుంచి 20 శాతం డిస్కౌంట్లతో పాటు ప్రతి రూ.999 కొనుగోలుపై ఒక కిలో పంచదారను ఉచితంగా ఇవ్వనున్నారు. రూ.1999 కొనుగోలుపై రూ.400 విలువగల లీక్ ఫ్రీ ఆయిల్ కంటైనర్ రూ.2999 కొనుగోలుపై 3 రాక్స్ టిఫిన్ క్యారియర్, రూ.3999 కొనుగోలుపై 13 లీటర్ల పెద్ద బకెట్, రూ.4999 కొనుగోలుపై పది కిలోల సామర్థ్యం గల స్టీల్ బియ్యం డబ్బా, రూ 5599 కొనుగోలుపై రూ.2000 విలువగల పట్టుచీర, రూ.6999 కొనుగోలుపై ఎనిమిది లీటర్ల ప్రెషర్ కుక్కర్‌ను ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ప్రారంభానికి సిద్ధమైన మార్ట్

పింఛన్లను తొలగించొద్దని టిడిపి నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రభుత్వం కుంటి సాకులు చెప్పి వేలాదిమంది పెన్షన్లు తొలగించాలని చూడటం దారుణమని నిరసన తెలియజేస్తూ టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానంలో నవరత్నాల పేరుతో మ్యానిఫెస్టోలో రూ.3000 పెన్షన్ ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. ఇప్పటివరకు రూ.500 పెంచారన్నారు. జనవరి నుంచి మరో రూ.250 పెంచుతారని పింఛను దారులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. కానీ ప్రభుత్వం ఏదో ఒక సాకు చూపించి పింఛన్లను తగ్గించేయాలని చూస్తుండటం బాధాకరమన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఉత్తర్వులను వెనక్కి తీసుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, ఘంటసాల రాజమోహనరావు, దాసినేని శ్రీనివాసరావు, బర్మా శ్రీనివాసరావు, వై.శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, చెన్ను గాంధీ, షేక్ బాబావాలి, యలవర్తి చిన్న, నలుకుర్తి వెంకటరావు, కోట సాయి భగవత్, గోపి, కొండవీటి పాండురంగారావు, మెరుగు సోమిరెడ్డి, చెన్ను బాబూరావు, దాసినేని సాంబశివరావు, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు.


నిరసనలో పాల్గొన్న టిడిపి నాయకులు


మాట్లాడుతున్న రవిప్రకాష్‌రెడ్డి

మాదక ద్రవ్యాల నిరోధానికి కృషిచేయాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మాదక ద్రవ్య రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రధానోద్దేశమని సంచాలకులు బి రవిప్రకాశ్ రెడ్డి అన్నారు. నిషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమములో భాగంగా మంగళవారం విజయవాడలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమశాఖ అధ్వర్యంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లీల్లోకి చేరువైన మత్తును తరిమి కొట్టడానికి కేంద్ర ప్రభుత్వం నిషా విముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తోందన్నారు. భారతదేశంలో 272 జిల్లాలను మాదక ద్రవ్యాలు ఎక్కువగా తీసుకొను జిల్లాలుగా గుర్తించారన్నారు. రాష్ట్రంలో కృష్ణాజిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు. నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, విశాఖపట్నంలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ రవీంద్ర, సహాయ సంచాలకులు రియాజ్ ఫాతిమా, రాష్ట్ర కోఆర్డినేటర్ సామ్య జైన్, వ్యాలి ఫౌండేషన్ విశాఖపట్నం ఉమారాజ్, నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రచార కమిటీ సభ్యులు, డ్రగ్ డి సెంటర్ల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.

యాచకులకు అన్నదానం

హనుమాన్ జంక్షన్ : సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం యాచకులకు, అనాథలు, వృద్ధులకు అన్నదానం చేశారు. మంగళవారం హనుమాన్ జంక్షన్ లో ఏడోవారంలో భాగంగా లావు కృష్ణారావు ఆర్థిక సౌజన్యంతో జంక్షన్ నాలుగు రోడ్లు వెంబడి తిరిగి యాచకులు, అనాథలు, వృద్ధులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్ చేపట్టిన సేవా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. సహ చట్టంపై 2005పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎల్.ఎన్.వి కిషోర్(బాబీ), లావు దినేష్ సాయి, సమితి సభ్యులు తిరుమలశెట్టి రవి, కాలి కిరణ్ బాబు, నూకల శ్రీకాంత్, కాంపాటి ప్రసాద్, ఆకుల రాము పాల్గొన్నారు.



జాతీయస్థాయి పోటీలకు మహేష్ ఎంపిక

ప్రజాశక్తి కోడూరు

స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 23 వరకు శ్రీకాకుళం జిల్లా మండగు గ్రామంలోజరిగిన యు-17 బాలుర రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనపరిచి జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు కోడూరు మండలం సాలెంపాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ఒడుగు మహేష్ ఎంపికైనట్లు హెచ్ఎం మీర్జా అలీరజ తెలిపారు. కేవలం 69 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల నుంచి నాలుగు సంవత్సరాలలో 40 మంది రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ గాజుల లక్ష్మీ ప్రసాద్ , ఉపాధ్యాయక బందం విద్యార్థిని అభినందించారు.



రేపు ఆర్‌టిఐ జెఎసి సమావేశం

ఉయ్యూరు : రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలులో అధికారుల, సమాచార కమిషన్ పని తీరు, కార్యకర్తల సమస్యలు చర్చించి విన్నవించేందుకకు ఏపీఆర్టీఐ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పి.దుర్గా రమేశ్ , కో-కన్వీనర్ దాసరి ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో గురువారం విజయవా డ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 10 గంటలకు రాష్ట్ర జేఏసీ సమావేశం నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు జంపాన శ్రీనివాసగౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎంపిటిసిల గౌరవ వేతనాలొచ్చాయి

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులకు గౌరవ వేతనాలు వచ్చాయి. సభ్యుల బ్యాంకు ఖాతాలకు రెండు రోజుల క్రితం జమ అయ్యాయి. ఈనెల 22న ప్రజాశక్తి లో వేతనాల కోసం ఎం పి టీ సి ల ఎదురు చూపులు అన్న వార్త ప్రచురితమైదీ. దాంతో ఆరు నెలలు కు గాను ఒక్కొక్క సభ్యునికి రూ.17,000 చొప్పున వేతనాలు వచ్చాయి. రూరల్ లో 41 మంది కి గాను రూ.7 లక్షలు వచ్చాయి. కాగా 2021 ఏప్రిల్ 21న ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు జరిగాయి. ఎంపీపీ ఎంపిక అనంతరం 24న పాలకవర్గం ప్రమాణస్వీకారం చేశారు. తదుపరి విజయం సాధించిన సభ్యులు కొలువుదీరారు. ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే మండల పరిషత్ సమావేశాలకు హాజరవుతు న్నారు .ఒకొక్క ఎంపీటీసీకి నెలకు రూ.3000లు చొప్పున గౌరవ వేతనం ప్రభుత్వం ఇవ్వాలి.విజయవాడ రూరల్ మండలం లో 40 మంది ఎం పి టీ సి లు, ఒక కోప్షన్ సభ్యుడు ఉన్నారు. వీరికి గాను నెల కు రూ.1.23లక్షలు.ఉమ్మడి కష్ణాజిల్లాలో 49 మండలాల పరిధిలో 830 మంది సభ్యు లున్నారు. బకాయిలు రావాల్సి ఉంది. మాకిచ్చే కొద్దిపాటి గౌరవ వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేని స్థితి లో వుందని ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్ కేటాయింపు జరిగినా నిధులు విడుదల కావడం లేదు.ఇప్పటికైనా ఎం పి టీ సి లకు ప్రభుత్వం నిధులను ప్రతి నెల ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, వాటిని వెంటనే పంపిణీ చేసేలా చూడాలని వారు కోరుతున్నారు.

పడి పూజలో ఎంఎల్‌సి బచ్చుల

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండలంలోని నిడమనూరు గ్రామంలో మంగళవారం మాజీ ఎంపీటీసీ మీసాల రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన 18వ పడి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పాల్గొన్నారు. టిడిపి రూరల్ ప్రధాన కార్యదర్శి కోనేరు సందీప్, టీడీపీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.





ఆర్‌డివోకు ఫిర్యాదు చేస్తున్న మెడికల్ కాలేజీ విద్యార్థులు

ఆ గైడ్ మాకొద్దు

ఆర్‌డిఒకు గురురాజా హోమియో కళాశాల విద్యార్థుల ఫిర్యాదు

ప్రజాశక్తి - గుడివాడ : అర్హత లేని, తమ సబ్జెక్టుకు సంబంధంలేని యుజి ప్రొఫెసర్‌నిను తమకు గైడ్‌గా, ఇంటర్నల్ ఎగ్జామినర్‌గా నియమించారని, దీంతో తమ భవిష్యత్ నాశనమవుతుందని, అందువల్ల తమకు వెంటనే న్యాయం చేయాలని కోరుతూ ఆర్‌డిఒ పద్మావతికి మంగళవారం స్థానిక గురురాజా హోమియో కళాశాలలో పిజి చివరి సంవత్సరం మెటీరియా మెడికా సబ్జెక్ట్ విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద విద్యార్థులు ఎస్.కె బాజీబాషా, జి.సుష్మ, మణిపూరి బృందామాధురి, నీతు లక్ష్మీ మీడియాతో మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, పిజి కో-ఆర్డినేటర్ డాక్టర్ మురళీకృష్ణ తమను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో తమకు హాల్ టిక్కెట్లు ఇచ్చే విషయంలోనూ ప్రిన్సిపాల్ ఇబ్బందులకు గురిచేయడంతో హైకోర్టును ఆశ్రయించి హాల్ టికెట్లు పొందామని గుర్తుచేశారు. తాము హైకోర్టుకు వెళ్లామన్న కక్షతో ఆఖరి సంవత్సరం పరీక్షలో రాజమండ్రి కళాశాల ప్రొఫెసర్స్‌తో మాట్లాడి తమను ఫెయిల్ చేయిస్తానని డాక్టర్ మురళీకృష్ణ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆవేదన విన్న హైకోర్టు జనవరి 5న జరగాల్సిన ప్రాక్టికల్స్, వైవా పరీక్షలను వాయిదా వేసిందన్నారు. తమపై కక్షకట్టిన మురళీకృష్ణపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) తదితరులు పాల్గొన్నారు.

21,597 మంది లబ్ధిదారులకు రూ.33.44 కోట్ల లబ్ధి : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారందరికీ నవరత్నాలతో తిరిగి లబ్ధి చేకూర్చినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వీడియో సమావేశం అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ డిల్లీరావు లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ చెప్పారు. వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి మరల ఆర్థిక సాయం మంజూరు చేశామన్నారు. ద్వై వార్షిక నగదు మంజూరులో భాగంగా జిల్లాలో 21,597 లబ్ధిదారులకు రూ.33.44 కోట్లు ఆర్థిక సాయం అందించామన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు నేరుగా జమ చేశామన్నారు. ఏవైనా కారణాలతో పథకాలు అందని వారు స్థానికంగా సమీపంలోని సచివాలయాలలో సంప్రదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యం విజయభారతి, బిసీ వెల్ఫేర్ డిడి లక్ష్మి దుర్గ, అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ శకుంతల, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రీనరీని అభివృద్ధి చేయాలి : విఎంసి కమిషనర్ దినకర్

ప్రజాశక్తి-విజయవాడ : ఆటోనగర్‌లోని మురుగునీటిని శుద్ధి చేసే 10 ఎంఎల్‌డి సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో గ్రీనరీని అభివృద్ధి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సూయోజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో చేసినటువంటి అభివద్ధి పనులల్లో నాణ్యతా ప్రమాణాలను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుత ప్లాంట్ రినోవేషన్ పనులు త్వరగా పూర్తి చేసి, ప్లాంట్ ఆవరణలో ఆహ్లాదకరంగా ఇండస్ట్రియల్ వాతావరణ కలిగి ఉండే విధంగా గ్రీనరీ పెంపొందించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర రెడ్డి, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా 27 ఇసుక రీచ్‌లు : ఎన్‌టిఆర్ కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు, లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం గనులు భూగర్భ, జలవనరులు, గ్రామీణ నీటి సరఫరా, రవాణా, పోలీస్ తదితర శాఖలతో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధ్యక్షతన జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు ముఖ్యంగా నాడు-నేడు, మన బడి, గ్రామ వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్తగా 5 వేల క్యూబిక్ మీటర్ల కంటే తక్కువ సామర్థ్యంగల 8 వాగులకు చెందిన వాటిలో ఇసుకను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వీటిలో వీరులపాడు మండలం దోడ్డదేవరపాడులో రెండు, నందిగామ మండలం సోమవరంలో నాలుగు, తిరువూరు మండలం గానుగపాడులో ఒకటి, గంపలగూడెం మండలం కనుమూరులో ఒకటి లలో స్థానిక అవసరాలకు ఇసుకను అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు, పేదల గృహ నిర్మాణాలు, ఇతర అవసరాలకు సామన్య ప్రజలకు ఇసుక సరఫరా ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. కాల పరిమితి అయిన, అనుమతులు లేని రీచులలో ఇసుక తవ్వకాలు జరకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నియమాలు ఉల్లఘించి ఇసుక తవ్వకాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పర్యావరణ, వివిధ అనుమతులు పొందిన 27 కొత్త రీచ్‌లను కమిటీ సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. వీటిలో వత్సవాయి మండలంలో ఇందుగుపల్లి, కన్నివీడు, ఆల్లూరుపాడు, కంచికచర్ల మండలం చెవిటికల్లు, కునికనపాడు, పెండ్యాల, వేములపల్లి, గనిఆత్కూరు, నందిగామ మండలం మాగళ్లు, జగ్గయ్యపేట మండలం మల్కాపురం, చందర్లపాడు మండలం పొక్కునూరు, ఉస్థపల్లి, కాసరబాద్, ఈటూరు, పెనుగంచిప్రోలు మండలం వెంగనాయకునిపాలెం, శనగపాడు, పెనుగంచిప్రోలు రీచ్‌లలో 129.37 హెక్టార్లలో 12 లక్షల 93 వేల 700 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. జగ్గయ్యపేట మండలం రావిరాల రీచ్‌లో డీసిల్టేషన్ నిర్వహించుకునేందుకు ఐదు బోట్స్‌మెన్ సొసైటీలు ధరఖాస్తు చేసుకున్నారని, వీటిలో మెట్రిక్ టన్నుకు 625 రూపాయలుగా ప్రభుత్వం ధర నిర్ణయించిందని కలెక్టర్ అన్నారు.జిల్లాలో ఇప్పటికే ఏడు డిపోలలో లక్ష 49 వేల 109 మెట్రిక్ టన్నుల ఇసుక వివిధ స్టాక్ యార్డ్‌లలో ఇసుక అందుబాటులో ఉందని, వీటిలో అనుమంచిపల్లి, కొడవటికల్లు, అల్లూరుపాడు, మైలవరం, ఇబ్రహీంపట్నం, నూజివీడు, తిరువూరు డిపోలలో ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, గనుల భూ గర్భ శాఖ డిప్యూటి డైరెక్టర్ సుబ్రమణ్యేశ్వరరావు, కెసిడివిజన్ ఇఇ కృష్ణారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

రూ.2.65 కోట్లు గోల్‌మాల్

చేస్తామని హామీ ఇచ్చారు. ఎంఎల్‌ఎ డాక్టర్ వంశీ మాట్లాడుతూ పిఎసిఎస్ కార్యదర్శి, క్యాషియర్ మోసపూరిత చర్యలతో సుమారు 100 మంది బాధితులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వారంతా చిన్నకారు రైతులని చెప్పారు. కేవలం వ్యవసాయంపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. ఆయా కుటుంబాల్లో విద్య, వైద్యం, వ్యవసాయ అవసరాల కోసం నగదును సంఘ ఖాతాల్లో దాచుకోగా, సంఘ ఉద్యోగులు ఆనగదును మోసగించి దోచుకోవడంతో లబోదిబోమంటున్నారన్నారు. బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కో-ఆపరేటివ్ డిఆర్ విజయలక్ష్మి, జిల్లా బ్యాంక్ జిఎం రంగబాబు, ఎజిఎం ఎం శ్రీనివాసరావు, డిపిఒ ఫణి కుమార్, ఆత్కూరు గ్రామ మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు చిట్టిబాబు పాల్గొన్నారు.

'వెల్ఫేర్ అండ్ ఎస్టేట్స్' కుచ్చుటోపీ

వారి ద్వారా కూడా డబ్బులు కట్టించాలని ఆ రకంగా మరికొంతమంది ఏజెంట్లను ఏర్పాటు చేసుకుంది. కొంతకాలం గడిచిన తర్వాత అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కొంత మంది పొదుపుదారులు చనిపోయినా కుటుంబ సభ్యులకు తిరిగి డబ్బులు చెల్లించలేదు. దీంతో మిగిలిన పొదుపుదారులు ఆందోళన చెందారు. గుడివాడ ఆర్‌డిఒకు, సిఐకు ఫిర్యాదు చేశారు. దీంతో సంస్థ తరపున అచ్యుత్ అనే వ్యక్తిని మధ్యవర్తిగా పంపి పొదుపుదారులు ఆందోళన చెందొద్దని, మీ డబ్బు మీకు తిరిగి చెల్లిస్తామని, ప్రస్తుతం రూ.10 లక్షలు ఇస్తాం సర్దుకోండని, ఆతర్వాత నుండి ప్రతినెలా పొదుపుదారుల బ్యాంకు ఖాతాకు మీరు కట్టిన డబ్బులు దశలవారీగా చెల్లిస్తామని సంస్థ తరపున వచ్చిన అచ్యుత్ అనే వ్యక్తి నమ్మబలికాడు. కానీ ఇచ్చిన హామీ మేరకు డబ్బులు జమ కాలేదు. ఆందోళన చెందిన పొదుపుదారులు మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లోని సిఐటియు కార్యాలయానికి వచ్చి సిపిఎం మండల కార్యదర్శి వేద శ్రీనివాసరావు వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో నేతలు బాధితుల సమస్యను మీడియా దృష్టికి తీసుకొచ్చారు. సంస్థ వారు ఇచ్చిన రసీదులు, బాండ్లను మీడియాకు చూపించారు. అనంతరం హనుమాన్ జంక్షన్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు. వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రజల నుంచి కట్టించుకున్న డబ్బులను తిరిగి వెంటనే వారిని చెల్లించాలని, లేనిపక్షంలో బాధితులందరినీ కలుపుకొని ఆందోళనకు దిగుతామని సిపిఎం మండల కార్యదర్శి వేద శ్రీనివాసరావు, నాయకులు అబ్దుల్ బారీ, కొత్తూరు కిషోర్ హెచ్చరించారు. మీడియా సమావేశంలో బాధితులతోపాటు ఏజెంటు వాడవల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

వాహనాలను పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సీబీఆర్‌ఏ రూపొందించిన మాస్టర్ ప్లాన్ ముఖ్యమంత్రి దష్టిలో పెట్టిన తర్వాత నూతన సంవత్సరంలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఘాట్ రోడ్డులో తాత్కాలిక క్యూలైన్లు కాకుండా కనకదుర్గా నగర్ నుంచి రాజగోపురం వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి, మెట్లు డిజైన్ చేస్తున్నామన్నారు. భక్తులు సేదతీరేందుకు మల్టీ లెవల్ బిల్డింగ్ పైన స్థలాన్ని కేటాయిస్తామన్నారు. తాత్కాలిక ఏర్పాట్లు అనే మాట లేకుండా శాశ్వత ప్రతిపదికన మాస్టర్ ప్లాన్‌లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు బ్రిడ్జి నిర్మించి, దానిలో ఐదు లైన్ల క్యూలైను ఏర్పాటు చేస్తామన్నారు. ఎమర్జెనీ కోసం కిందకు మెట్లు ద్వారా ఏర్పాటు ఉంటుందని, అలాగే టాయిలెట్లు నిర్మాణం కూడా చేపడతామని వివరించారు. ఇందులో భక్తులు ఉచిత దర్శనం చేసుకోవచ్చన్నారు. మల్టీ లెవెల్ డైనింగ్ హాల్ నిర్మాణం చేస్తామని, ఒకేసారి 1500 మంది భక్తులు అన్నదానం చేయవచ్చన్నారు. గోశాల వద్ద కళ్యాణం చేసుకునేవిధంగా హాలు నిర్మాణం, అలాగే డిర్మిటరీ కూడా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అలాగే రూ.300, రూ. 100ల టికెట్లు కొన్నవారికి కూడా ప్రత్యేక క్యూ మార్గం ఏర్పాటు చేస్తామన్నారు. దసరా, భవాని దీక్షల సమయంలో సైతం భక్తులు రహదారిపై రాకుండా క్యూలైను కాంప్లెక్స్‌లో ప్రవేశించి భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునే వెళ్లే విధానం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్‌కు సిఎం జగన్‌మోహన్ రెడ్డి అనుమతి తీసుకుని నూతన సంవత్సరంలో శంకుస్థాపన చేస్తామని వివరించారు. ఈకార్యక్రమంలో దుర్గగుడి ఈవో భ్రమరాంబ, ఈఈలు కోటేశ్వరరావు, రమాదేవి, దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

దుర్గగుడి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

2023 నూతన సంవత్సరపు ఆలయ క్యాలండర్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, దేవాదాయశాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, ఎల్. రమాదేవి, సహాయ కార్యనిర్వాహనాధికారి బి. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

బజార్లను వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని, రూ.5 కోట్లతో 38 రైతు బజార్లను ఆధునీకరిస్తున్నామని అన్నారు. వీటికి అదనంగా రూ.38 కోట్లతో 58 రైతు బజార్ల నిర్మాణం చేపట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న 11 రైతు బజార్లకు అదనంగా కృష్ణలంక రైతు బజార్‌తో 12 రైతు బజార్లు ఉన్నాయన్నారు. మరో మూడు రైతుబజార్లు జిల్లాకు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. రైతుల సంక్షేమాన్ని, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వినియోగదారులపై భారం పడకుండా, రైతులకు నష్టం జరగకుండా వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ఇటీవల టమాట ధర 70 రూపాయల ధర ఉన్నప్పుడు వినియోగదారులపై బారం పడకుండా 40 రూపాయలకే అందించామని మంత్రి గుర్తు చేశారు. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోను ఒక ప్రైమరీ ప్రోసెసింగ్ సెంటర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినియోగదారుల అవసరాలకు పోను మిగిలన ఉత్పత్తులను ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ నిధులతోనే పూర్తి చేసి కేవలం నిర్వహణను ఫార్మర్ ప్రోడ్యుజర్ అర్గనేషన్ రైతు బజార్ల ద్వారా అవకాశం కల్పించామని మంత్రి అన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరిరావు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్లు, అవుతు శైలజారెడ్డి, బెల్లందుర్గ, రైతుబజార్ల సిఇవో యం నందకిషోర్, మార్కెటింగ్ శాఖ ఆర్‌జెడి కె. శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ దివాకర్, అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్ పాల్గొన్నారు.

గడువులోగా రీ సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రీసర్వే ప్రక్రియను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని, దానికి ముందు రైతులకు తప్పనిసరిగా నోటీసులు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. స్పందన సమావేశపు మందిరంలో మంగళవారం ఆయన జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌తో కలిసి రీసర్వే ప్రక్రియ పురోగతిపై అధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటగిరీ-1 కింద 17 గ్రామాలు, కేటగిరీ-2 కింద 83 గ్రామాల్లో ఫైనల్ ఆర్వోఆర్ ఇవ్వడం ద్వారా రీసర్వే ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. కేటగిరీ-3 కింద 61 గ్రామాలలో చేపట్టిన రీసర్వే ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతుందని, ఇప్పటి వరకు పొందిన అనుభవంతో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వే చేసే ముందు సంబంధిత గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడంతో పాటు ఆయా రైతులకు తప్పనిసరిగా నోటీసులు అందజేయాలని, హద్దులు చూపించాలని అధికారులకు సూచించారు. రైతులకు నోటీసులు ఇచ్చినట్లు రికార్డెడ్గా ఉండాలన్నారు. తక్కువ విస్తీర్ణం కలిగిన వాటికి 90 రోజులలోపు పూర్తి చేయాలన్నారు. రీసర్వే ప్రక్రియకు అవసరమైన సిబ్బందిని ఏ రెవెన్యూ డివిజన్కు సంబంధించిన వారిని అదే డివిజన్లో నియమించుకోవాలని, దీనికి ఆర్డీఓలు అథారిటీగా వ్యవహరిస్తారని, రెవెన్యూ డివిజన్ పరిధి దాటేవారికి జాయింట్ కలెక్టర్ నుండి అనుమతి పొందాలన్నారు. రీసర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాలలో భూహక్కు పత్రాల పంపిణీకి స్థానిక ఎమ్మెల్యేలతో మాట్లాడి పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ మెజిస్ట్రేట్స్ గా వ్యవహరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లకు రీసర్వే ప్రక్రియలో వారు నిర్వర్తించవలసిన బాధ్యతలపై త్వరలో శిక్షణతో పాటు వర్క్ షాపులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు ఐ.కిషోర్, పి.పద్మావతి, విజయ్ కుమార్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రూ.18.29 కోట్లు పంపిణీ : కలెక్టర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ వివిధ ప్రభుత్వ పథకాల క్రింద లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్కు కలెక్టర్ హాజరై మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 సంక్షేమ పథకాల ద్వారా అర్హత కలిగి వివిధ కారణాలతో లబ్ధి అందని జిల్లాలో 8,500 మంది లబ్ధిదారులకు రూ.18.29 కోట్లను (నమూనా చెక్కులు) జిల్లా కలెక్టర్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఎఎస్పి ఎస్.వి.రామాంజనేయులు, డిఎల్డిఓ సుబ్బారావు, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, జిల్లా రవాణాశాఖాధి కారి సీతాపతిరావు, సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి, చేనేత జౌళిశాఖ అధికారి ఎస్.రఘునంద తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోడు పట్టని ప్రభుత్వం

ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ విధానం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోక పోవడంతో పాటు తోలిన ధాన్యానికి డబ్బు రాక రైతులు, కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు లేరని ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి



ఎం.హరిబాబు విమర్శించారు. స్థానిక సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఎపి కౌలు రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం సేకరణలో తాత్సారం, తేమశాతంలో తేడాలు, ధాన్యం దిగుమతి చేసుకునేందుకు మిల్లర్ల అభ్యంతరాలు, తోలిన వారికి నెల రోజులు దాటినా ఖాతాలో డబ్బు పడక రైతులు, కౌలు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. రైతు భరోసాకేంద్రంలో చూసిన తేమశాతమే ఖరారు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఆచరణలో అమలు జరగడం లేదన్నారు. హమాలీ, రవాణ ఖర్చులు రైతులే భరించాల్సివస్తోందన్నారు. గోనె సంచుల ఏర్పాటు చేయడంలో కూడా అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే హమాలీ, రవాణా ఛార్జీలకంటే రైతులు ఎక్కువ చెల్లించకుంటే ఎవ్వరూ ముందుకు రావడం లేదన్నారు. ఎపి కౌలురైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.లక్ష్మణస్వామి, జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా అధ్యక్షులు శివనాగేంద్రం, ఎస్.నారాయణరావు, ఎం.సురేష్, లక్ష్మీశైలజ, కేవి దాసు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి

పమిడిముక్కల ఎంపిపి కాసాని వేదసుప్రజ

ప్రజాశక్తి-పమిడిముక్కల

విద్యార్థినీ విద్యార్థులు బాగా కష్టపడి చదువుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చునని పమిడిముక్కల ఎంపిపి కాసాని వేదసుప్రజ అన్నారు. పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐ కూచిపట్ల కిరణ్, కూచిభట్ల వెంకటేశ్వరరావు అవధాని జ్ఞాపకార్థం మైక్ సిస్టం, మొక్కలను పంపిణీ చేశారు. ఆయనకు అందరూ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడినందుకు అభినందనలు తెలిపారు. విద్యారంగానికి చేస్తున్న సేవలను కొనియాడారు. మాతృదేశం పట్ల ఉన్న మమకారంతో వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యేసును వెంకటరమణ కుమారి, యేసును మస్తానరావు, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, కృష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు దేవరపల్లి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపిపి, జెడ్పీటీసీ తదితరులు

తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

అకాల వర్షాలకు తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొల్లపూడి వేణుబాబు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పలు ప్రాంతాల్లో వరికుప్పల్లోకి నీరు దిగి ధాన్యం తడిసి పోయిందన్నారు. కోతకోసి పొలంలో పనలపై ఉన్న పంటను కాపాడుకునే ప్రయత్నంలో తడిపొడిగా ఉండగనే ఎక్కువమంది రైతులు కుప్పలు వేశారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కుప్పల్లో ధాన్యం ఆరక బియ్యం రంగుమారి పాయ వస్తుందటంతో కొనేందుకు ఎవరు ముందుకు రావడం లేదని, తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తిచేశారు.

విద్యార్థులు బాగా చదువుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ముస్తాబాద సర్పంచ్ వేము రాధాకృష్ణ అన్నారు. మంగళవారం గన్నవరం మండలం ముస్తాబాద హై స్కూలులో 8వ తరగతి చదువుతున్న 85 మంది విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు ఎం.వి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యా విషయంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కందుల రాజేష్ కుమార్, విద్యా సంక్షేమ కమిటీ చైర్మన్ జెట్టి నానారావు, సి.ఆర్.పి. దుర్గాదేవి పాల్గొన్నారు.

పాంచజన్య కుటుంబానికి పరామర్శ

మోపిదేవి :

ఇటీవల మృతి చెందిన మోపిదేవి మండల ప్రజాశక్తి విలేకరి కోసూరు పాంచ జన్య కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మంగళవారం పరామర్శించారు. వీరితోపాటు జర్నలిస్టులు గడ్డిపాటి సుధీర్, సుబ్బారావు, సీతారామయ్య తదితరులు ఉన్నారు



పాంచజన్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత : చైర్‌పర్సన్

ప్రజాశక్తి-పెడన

యూనిసెఫ్ వారు రాష్ట్రంలో ఎంపిక చేయబడిన 50 మున్సిపాలిటీల్లో పెడన ఎంపిక కావడంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రులు జోగి రమేష్, మున్సిపల్ కమిషనర్



ఎం.అంజయ్యలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బళ్ల జ్ఞాన లింగ జోస్నారాణి గంగయ్య కృతజ్ఞతలు తెలిపారు. పెడన మున్సిపల్ ప్రాంగణంలో యూనిసెఫ్ వారి సహకారంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ-మెప్మా ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ స్టేషన్ను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1 నుండి 23 వార్డుల కౌన్సిలర్లు, ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు, వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, బయలపాటి జ్యోతి పాల్గొన్నారు. మెప్మా పిడి ఎస్ఎన్ విశాలాక్షి, సోషల్ సెక్యూరిటీ - హెల్త్ అండ్ న్యూట్రీషన్ జిల్లా స్పెషలిస్టు టిఐ జి. సుజాత నేతృత్వంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదేశాలను అనుసరించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ హ్యాండ్ వాష్ స్టేషన్ ప్రారంభించామని చైర్మన్ వెల్లడించారు. ఈ మిషన్ ద్వారా ఒకవైపు హ్యాండ్ వాష్ లిక్విడ్, రెండోవైపు స్వచ్ఛమైన నీరు వచ్చేలాగా రూపొందించారన్నారు. వివిధ పనుల నిమిత్తం ఆఫీస్కి వచ్చేవారు ఈ హ్యాండ్ వాష్ మిషన్ ద్వారా చేతులు పరిశుభ్రం చేసుకోవచ్చునని వివరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అనేక సూచనలు సలహాలు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎల్ఎఫ్ ఓబీలు, ఎస్ఎల్ఎఫ్ ఓబీలు, ఆర్పీలు, సి ఓలు, టిఎంసి పాల్గొన్నారు.



ఆక్సీమీటర్లు పంపిణీచేస్తున్న తహశీల్దార్

చల్లపల్లిలో పల్స్ ఆక్సీమీటర్ల పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ అందించిన పల్స్ ఆక్సీమీటర్లను చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. చల్లపల్లి మండలంలోని ఏఎన్ఎం లకు వీటిని అందించేందుకు పురిటిగడ్డ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కే.విజయరావుకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చల్లపల్లి తహశీల్దార్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ అధ్యక్షుడు కె.గోపాలకృష్ణ అందచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, డీటీలు కుమార్, శారద, ఆర్ఐ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్, హెల్త్ సూపర్ వైజర్ తోట సుధాకరరావు, రెడ్ క్రాస్ కోశాధికారి ఎండి.ఏకే. జిలానీ, సభ్యులు ఆకురాతి హరిప్రసాద్, బళ్ళా మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

'నలంద'కు పొట్లూరి రామకృష్ణ క్రికెట్ ట్రోఫీ



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కేబుల్ టీవీ వ్యవస్థాపకులు పొట్లూరి రామకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్గీయ పొట్లూరి రామకృష్ణ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని నలంద డిగ్రీ కళాశాల జట్టు కైవసం చేసుకుంది. నలంద కళాశాల, సిద్ధార్థ కళాశాల జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో నలంద డిగ్రీ కళాశాల జట్టు తొమ్మిది పరుగుల తేడాతో విజయం సాధించింది. విజేతగా నిలిచిన నలంద డిగ్రీ కళాశాల జట్టుకు, రన్నరప్ గా నిలిచిన సిద్ధార్థ జట్టుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు ట్రోఫీలు, నగదు చెక్కులను అందజేశారు. కేబుల్ టీవీ వ్యవస్థాపకులు స్వర్గీయ పొట్లూరి రామకృష్ణ జయంతి సందర్భంగా ఆంధ్రా లయోలా కళాశాలలో నిర్వహిస్తున్న పొట్లూరి రామకృష్ణ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ సిద్ధార్థ డిగ్రీ కళాశాల, నలంద డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగింది. నలంద కళాశాల జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నలంద జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి, 151 పరుగులు చేసింది. షేక్ ఖాజా మొహిద్దీన్ 28 బంతుల్లో 32 పరుగులు చేయగా, సుశాంత్ నాయుడు 29 బంతుల్లో 27 పరుగులు చేసాడు. సిద్ధార్థ జట్టులో ప్రవీణ్, రవితేజ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ కి దిగిన సిద్ధార్థ కళాశాల జట్టు 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది. నలంద జట్టు 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు చివరి ఎనిమిది ఓవర్ ల మ్యాచ్ ను తిలకించారు. అనంతరం విజేత నలంద జట్టుకు ట్రోఫీ, పది వేల రూపాయల క్యాష్ ప్రైజ్ చెక్కు,రన్నర్ అప్ గా నిలిచిన సిద్ధార్థ జట్టుకు ట్రోఫీ, ఐదు వేల రూపాయల క్యాష్ ప్రైజ్ చెక్కును జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, సిటీకేబుల్ ఎండి పొట్లూరి సాయిబాబు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గ నిలిచిన ఎం.శ్రీనివాస్ కు, మొదటి, రెండు సెమీఫైనల్స్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన ఎం శ్రీనివాస్, సుశాంత్ నాయుడు, రవితేజకు బహుమతులు అందజేశారు.



34వ డివిజన్లో అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటిన్ నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్‌ను మంగళవారం 34వ డివిజన్‌లో నిర్వహించారు. బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా పాల్గొని మొబైల్ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ 58 రోజులుగా నగరంలోని పలు డివిజన్లలో పేద ప్రజల ఆకలి తీర్చేందుకు మొబైల్ అన్న క్యాంటిన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత కాండ్రేగుల రవీంద్ర, అడ్డూరి కొండ, కొట్టేటి హనుమంతరావు, నాగోతి రామారావు, ఆదిత్య కిరణ్, బుదాల నందకుమారి, కర్రీ సునీత, ఈగల సాంబ, రాజగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక 44వ డివిజన్‌లోని 158వ సచివాలయం పరిధిలో 153వ రోజు మంగళవారం గడపగడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడపగడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు రూపొందించిన ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు యుటిఎఫ్ నాయకులు మంగళవారం ఉచితంగా అందజేశారు. ఈ మెటీరియల్ ను విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేసేందుకు ఆర్థిక సహాయం అందించిన లక్ష్మణరావు కుమారుడు అలీన్, కుమార్తె క్యూరీలకు యుటీఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు భరతకుమారి, జిల్లా కౌన్సిలర్ సుధాకర్, మండల కార్యదర్శి ఏసుపాదం, పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగకుమారి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన జడ్జి రమణారెడ్డి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి మంగళవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నేకంటి జీవరత్నం, ఏజి ఎం మట్ట ప్రసాద్, సీనియర్ న్యాయవాది, మన్నెం నారాయణ, పిడిఎం సూపర్నెంట్ నగరికంటి ప్రసాద్, శివరామకృష్ణ, రాధాకృష్ణ, స్టాలిన్, తారా సింగ్, గోపి ప్రసాద్, కష్ణ ప్రసాద్, అప్పాజీ, సుమన్, స్వామి, రామారావు, రవి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేపట్టినే విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం భవానీపురం ఐరన్ మార్కెట్ ప్రాంతంలో గల గురుకుల పాఠశాలలో చేపట్టిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 8వ తరగతికి చెందిన 33 మంది విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోటిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షతో ట్యాబ్‌లు సమకూర్చాటం అభినందనీయమన్నారు. సర్వతోముఖాభివద్ధికి చేపడుతున్న పలు అభివద్ధి కార్యక్రమాలు వివరించారు. గురుకుల పాఠశాలకు 3.5 ఎకరాలు స్థలం నున్నలో కేటాయించుట జరిగిందని కార్పొరేటర్ కోటిరెడ్డి వివరించారు. పాఠశాల అభివద్ధికి నా సాయశక్తుల కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






నందిగామ కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ పరిధిలో 15వ వార్డు నందు మంగళవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. వార్డులో మంచినీటి సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళికా ప్రకారం మంచినీటి కుళాయిల వద్ద క్లోరిన్ టెస్ట్‌లు నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంచినీటి క్లోరిన్ శాతాన్ని పరీక్షించారు. ప్రతి ఒక్కరూ వారి ఇంటి వద్దనే తడి-పొడి చెత్త ను వేరు చేసి సేంద్రీయా ఎరువుగా తయారు చేసుకోవాల్సినదిగా సూచించారు. కాల్వలలో దోమల మందు పిచికారి చేయించడంతో పాటు సున్నం, బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అచ్చి జ్వాల తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి-కంచికచర్ల: స్థానిక జుజ్జూరు రోడ్డులో అక్షర కళాశాల సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో కారు అదుపుతప్పి రోడ్డు పై పల్టీ కొడుతూ పంట పొలాల్లోకి దూసుకుపోయింది. కంచికచర్ల నుండి ఎర్రిపాలెం వైపుగా వెళ్తున్న కారు వీరులపాడు వైపు నుండి వస్తున్న ఒక కంపెనీకి చెందిన వ్యానును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదుపుతప్పిన కారు రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన సూచిక బోర్డును ఢీకొట్టి పంట పొలాల్లోకి పల్టీలు కొడుతూ దూసుకుపోయింది. ప్రమాదంలో కారులో ఉన్న కోనేరు కవింద్రకు స్వల్పంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కవింద్రను చికిత్స నిమిత్తం నందిగామ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.



విజయవాడకు విశాఖ ఉక్కు పరిరక్షణ పాదయాత్ర

మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొన్న జగ్గయ్యపేట లైమ్‌స్టోన్ ఉద్యోగులు

ప్రజాశక్తి-విజయవాడ, జగ్గయ్యపేట

విశాఖ ఉక్కు పరిరక్షణ పాదయాత్ర విజయవాడకు చేరుకుంది. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు విశాఖపట్నం నుంచి తిరుపతికి పాదయాత్ర చేపట్టారు. ఈ నెల 16న విశాఖ స్టీల్ ఉద్యోగులు రామారావు, విష్ణు, శ్రీనివాసులు చేపట్టిన పాదయాత్ర సోమవారం సాయంత్రం విజయవాడకు చేరింది. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి జేఎల్ఎం ఉద్యోగులు, సిఐటియు నేతలు విజయవాడలో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాదయాత్రగా వచ్చిన నేతలు రామారావు, విష్ణు ,శ్రీనివాసు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం తాము ఆ శ్రీనివాసుని దయ కోసం విశాఖ నుంచి తిరుమలకి పాదయాత్ర చేపట్టామని అన్నారు. ఈ నెల 16న వైజాగ్ లో ప్రారంభించిన పాదయాత్ర వచ్చే నెల సంక్రాంతి నాటికి తిరుపతి చేరుతుందని తెలిపారు. 11 రోజులకు విజయవాడ చేరామని, అడుగడుగునా తమకు స్థానిక ప్రజలు, ఉద్యోగ సంఘాల నేతలు మద్దతు ఇస్తున్నట్టుగా తెలిపారు. 12వ రోజున మంగళవారం విజయవాడ నుంచి ప్రారంభమైన పాదయాత్రలో జగ్గయ్యపేట లైమ్ స్టోన్ ఉద్యోగ సంఘాల నేతలు పి రామకష్ణ రాజు,దేవోజి, హేమానాయక్, జె వి ఎస్ డి ప్రసాద్, ఎం సురేష్ కుమార్, విక్రం, ఎమ్ రాంప్రసాద్,సారథి అలానే స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగులు టి శ్రీమన్నారాయణ, బి భీమరాజు,ఎస్.కె అజామ్, ఫిలిప్స్, సిఐటియు జిల్లా నేత నగేష్ బాబు శ్రీనివాసరావు ఈ పాదయాత్రలో పాల్గొని వారితో కలిసి గుంటూరు శివారు వరకు నడిచారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట లైవ్ స్టోన్ ఉద్యోగులు ఎన్టీఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, సిఐటియు తూర్పు నగర కార్యదర్శి ఎన్ కోటి పాల్గొన్నారు.



పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న ఉద్యోగులు